www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 5, ఏప్రిల్ 2025


# వేసవిలో క్రీడా శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 3:

గ్రామీణ క్రీడాకారులకు వేసవిలో నిర్వహించే శిక్షణ శిబిరాలకు ఆసక్తి కలిగిన క్రీడాకారులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మే 1 నుంచి మే31 వరకు గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ద్వారా అనుమతి లభించిందని ఆయన తెలిపారు. 14 సంవత్సరాల లోపు మిగతా 2లో..

# పిడుగు బీభత్సం

## ఇద్దరు మహిళా కూలీలు మృత్యువాత

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 3:

నాగర్ కర్నూలు జిల్లా పదర మండలం కోడోనిపల్లిలో గురువారం మధ్యాహ్నం పిడుగుపాటుతో ఇద్దరు మహిళా కూలీలు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలలోకి వెళితే సుంకరి సైదమ్మ (40), గాజుల వీరమ్మ (55), సుంకరి లక్ష్మమ్మ తదితరులు తమ గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో వేరుశనగ కాయలు తెంచేందుకు కూలీలుగా వెళ్లారు. మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఆరంభమైంది. పొలంలో ఒక దగ్గర నిలిచి ఉన్న కూలీలపై నేపథ్యంలో భారీ ఉరుములు మెరుపులు రావడంతో పిడుగు పడింది. ఈ సంఘటనలో సైదమ్మ, వీరమ్మ అక్కడికక్కడే మరణించగా, లక్ష్మమ్మ కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన లక్ష్మమ్మను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వర్షం గ్రామంలో ఎక్కువగా వర్షం కురుస్తుండడంతో మృతదేహాలను ఆసుపత్రికి తరలించలేదు. తమ గ్రామానికి చెందిన మహిళలు ఇద్దరు మరణించడంతో కోడోని పల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.





# చెదురుబావి తండాలో విషాదం..







- విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు యువ రైతులు మృతి

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 3:

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం చెదురుబావి తండాలో బుధవారం సాయంత్రం వ్యవసాయ పొలంలో సాగునీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు కాట్రావత్ లుక్యా మూడవ కుమార్ విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం వెలుగు చూసింది ఈ సంఘటన సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి పొలంలో ఉన్న బావి లో బోరు పని చేయకపోవడంతో విద్యుత్ వైరును మరమతు చేసినందుకు బావిలోకి దిగిన ఇద్దరు రైతులకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెంది అక్కడే కుప్పకూలేరు. విషయం తెలియని కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన కనిపించక పోవడంతో బావిలోకి దిగి చూడగా రెండు శవాలు లభ్యం అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి స్థానిక పోలీసులకు సమాచారం అందించే ఫిర్యాదు మిగతా 2లో..

# వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..

## • పార్ధసారథి హత్యాయత్నం కేసును ఛేదించిన పోలీసులు



**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-ఏప్రిల్ 3:**

మహబూబాబాద్ జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోరింగ్ తండా సమీపంలో గత నెల 30 తేదీ దంతాలపల్లి మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి పార్ధసారథి పై జరిగిన హత్యాయత్నం కేసుకు సంబం దించిన వివరాలను జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ డీఎస్పీతో కలిసి వెల్లడించారు. వివాహేతర సంబంధానికి అడ్డంకిగా ఉన్న తన భర్తను అడ్డు తొలగించుకోవాలని ప్రియు డితో కలిసి పథకం ప్రకారం హత్యాయత్నానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. ఆయన రథనం ప్రకారం.. ఈ నెల 1వ తేదీన ఓ వ్యక్తి మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోరింగ్ తండా సమీపంలో చనిపోయి ఉన్నాడాని సమాచారం అందింది. ఈ మేరకు ఘటన స్థలికి వెళ్లి పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తులు పార్ధసారథి అనే వ్యక్తిని చంపినారు అనే ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా విచారణ సమయంలో పార్ధసారథి యొక్క భార్య తాటి స్వప్నకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకట విద్యాసాగర్ తో పరిచయం, అక్రమ సంబంధం ఉన్నాయని విషయాలు పెద్ద మనుషుల సమక్షంలో దానిని పరిష్కరించుకోవడానికి ప్రయత్నించినారు. అయినప్పటికీ వారిద్దరూ ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ విషయంలో భార్యాభర్తలకు చాలాసార్లు గొడవలు జరిగాయి. తీరు మార్చుకోవాలని హెచ్చరించిన స్వప్న వినలేదు. వారిపైనే మాకు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. దానిలో భాగంగా గురువారం స్వప్న తో పాటు ప్రియుడు సాగర్‌ను విచారించగా నేరాన్ని అంగీకరిం చారు. గత కొన్నేళ్లుగా సంబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఇటీవల స్వప్న భర్త పార్ధసారథి మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా అస్తమానం భర్త, భార్యను అనుమానిస్తూ వీడియో కాల్స్ చేస్తూ ఇబ్బందులకు గురి చేశాడు. దీంతో అతని తొలగించాలనుకున్నారు. ఏ గ్రామంలో స్వప్న ప్రియుడు విద్యాసాగర్, తెలుగూరి వినయ్ కుమార్, శివశంకర్, వంశీలను హత్య చేయుటకు వారికి రూ. 5 లక్షలు రూపాయలు సుపారిగా ఇచ్చుటకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా సాగర్ ఉగాది సెలవులకు మార్చి 28వ తేదీన కొత్తగూడెం వచ్చి అక్కడ నుండి మరల మార్చి 31వ తేదీన తిరిగి డ్యూటీ జాయిన్ అవ్వడం కోసం దంతాలపల్లి వెళుతుండగా, ఈ విషయమును పార్ధసారథి భార్య స్వప్న, సాగర్ కు వాట్సాప్ కాల్ ద్వారా తెలియజేసింది. సాగర్ ఒక ఇనోవా క్రిస్ట బండిని కొంత డబ్బు ఇచ్చి హత్య చేయుటకు పంపించాడు. పార్ధసారథి మహబూబాబాద్ దాటిన తర్వాత బోరింగ్ తండా సమీపంలో హత్య చేశారు. తాటి స్వప్న, వెంకట విద్యాసాగర్ ను అరెస్ట్ చేశారు. మిగిలిన వారి కోసం పోలీస్ బృందాలు ఆచూకీ కోసం వెతుకుతున్నాం. దర్యాప్తును వేగవంతం చేసిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వాయ్య, మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికా, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించినారు.





# తెలంగాణ పద్మశాలి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**ఎల్బీనగర్, (ఫోకస్ న్యూస్)-ఏప్రిల్3:**

తెలంగాణ పద్మశాలి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 1024/2025 హైదరాబాద్ మ్యారేజ్ బ్యూరో అధ్యక్షులు బొమ్మ అశోక్ నేత, మాట్లాడుతూ మన యొక్క వెల్ఫేర్ అసోసియేషన్ లో ఉన్నటువంటి సభ్యులందరూ కూడా సభ్యత్వము పొందగలరని సభ్యత్వం తీసుకున్న వారు అందరిక వెల్ఫేర్ అసోసియేషన్ మనము ఎల్లప్పుడూ ఒక కుటుంబం లాగా సమిష్టిగా ఉన్నప్పుడే మన యొక్క మ్యారేజ్ బ్యూరో బలపడుతుంది మీరందరూ మన యొక్క అసోసియేషన్కు సేవా సహకారాలు అందించాలని మేము కూడా మీకు ఎల్లప్పుడూ ఎల్లవేళలా ఎలాంటి సమస్యలు ఎదురైనను మాకు తెలుపవలెను మేము మీ దగ్గరికి వచ్చి మీ యొక్క సమస్యలు ఏదైనాను మా వంతు మీకు సేవ సహకారాలు అందించగలము . ఈ యొక్క మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ పాల్గొన్నటువంటి రాష్ట్ర సభ్యులు దాసి దయానంద్ నేత చైర్మన్, గంజి స్వామినాథన్ నేత జనరల్ సెక్రెటరీ,చిట్టి పోలు వెంకటేశం నేత కోశాధికారి, కాముని హైమావతి నేత మహిళా విభాగము అధ్యక్షురాలు, బొద్దుల రమాదేవి నేత మహిళా విభాగము జనరల్ సెక్రెటరీ, నామాల శ్రీనివాస్ నేత వైస్ చైర్మన్, బొమ్మ నరేందర్ నేత సభ అధ్యక్షులు, అమృత రామ్ చందర్ ముఖ్య సలహాదారులు ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

**పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-ఏప్రిల్ 3:**

ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని పల్లె దవాఖాన వైద్యురాలు కడారి సభితారాణి అన్నారు. గురువారం మండలంలోని అవుతాపురం హెల్త్ సబ్సెంటర్కు గ్రామానికి చెందిన దాతలు వెలపాటి సులోచన, ఎండీ జరీనాబేగం ఇద్దరు కలసి తమ సొంత ఖర్చులతో ఫ్యాన్, గోడ గడియారం వితరణ చేశారు. ఈ సందర్భంగా సభితారాణి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, గ్రామస్తులు తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దూసరి జ్యోత్స్న, ఆశాలు సరిత, సామ్రాజ్యం, గద్దల సోమయ్య, మార్గం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# చెదురుబావి తండాలో విషాదం

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. విషయం తెలుసుకున్న ఐనుల్ మాజీ సర్పంచ్ కొర్ర హాతిరాం నాయక్ బిజెపి నేత మంగ్య నాయక్, రాములు నాయక్ హనుమంతు నాయక్ నాగ, లోక్య నాయక్ టిఆర్ఎస్ నేతలు మనోహర్ అమినోద్దీన్ వంశీ తదితరులు బయట కుటుంబాన్ని సందర్శించి పరమశించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు అచ్చంపేట ఎస్సై రమేష్ తెలిపారు.

# వేసవిలో క్రీడా శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి..)

బాల బాలికలకు ప్రాముఖ్యత కలిగిన కబడ్డీ,ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్, హాకీ ఇతర క్రీడల యందు ఆసక్తి కలిగిన క్రీడాకారులకు శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాయామ అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు ఈనెల 8 లోపు జిల్లా క్రీడల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 143 వ జయంతి ఉత్సాహాల కరపత్రాలు ఆవిష్కరణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 03:**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట శాసనసభ్యులు సతీమణి చిక్కుడు అనురాధ సీబీఎం ట్రస్ట్ చైర్మన్ జెడ్పిటిసి మరియు అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు విడుదల చేశారు, ఈ సందర్భంగా చిక్కుడు అనురాధ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మన అచ్చంపేటలో అంబేద్కర్ చౌరస్తాలో గత 40 సంవత్సరాల నుండి ఏర్పాటు చేయడం అంబేద్కర్ కు ఘన నివాళులర్పించడం అంబేద్కర్ బడుగు బలహీనవర్గాల కోసం అన్ని వర్గాల ప్రజల కోసం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ విద్య అందరి పట్ల సోదర భావం స్నేహభావం దేశ ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేశారని అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో జరిగే ఉత్సాహాలు ఘనంగా జరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాతుకులు శ్రీశైలం అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు, ఎంపీపీ అచ్చంపేట భర్త లోక్య నాయక్, మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ సర్పంచ్ హరిచంద్ర, బిసమల్ల ఆనంద్, కౌన్సిలర్లు సునీత, రాములు, రాఘవులు, కుంద మల్లికార్జున,రాజగోపాల్, కొంకి విజయ్, మండారి పర్వతాలు, తిరుమల పరమేశ్వర్,మీసాల ప్రభాకర్, రాజు హుస్సేన్ పాల్గొన్నారు.

# సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 3

సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.....వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం నీరు విడుదల చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు బీఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మండలంలోని

కస్నా తండాలో నీరు అందక పొలాలు



ఎండిపోయాయని బిజెపి నాయకులు అవాస్తవాలు ప్రచారం చేశారని, మండలంలో పంటలు ఎండిపోకుండా ఎమ్మెల్యే ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందించారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోకపోతే నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు మోకాటి వెంకన్న, వెన్నెం సోమిరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర మల్లారెడ్డి, వెంకన్న యాదవ్, ఎనగందుల శ్రీనివాస్, రమేష్, బానోత్ నరసింహా నాయక్, మురళి నాయక్, మధుసూదన్, భగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పెబ్బేరు ప్రజలకు చట్ట పరిధిలో సేవలు అందించండి

## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెబ్బేరు ప్రజలకు చట్ట పరిధిలో సేవలు అందించి శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డి గురువారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెబ్బేరు పోలీస్ స్టేషన్ వివాదంగా మారుతుండడంతో ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం పోతుందని, ఈ నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా చట్టపరిధిలో సేవలు అందించాలని సూచించారు.




# కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి

## -యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీస్ జరుపుల లక్ష్మి, అందే మోహన్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీస్ జరుపుల లక్ష్మి, అందే మోహన్ లు అన్నారు. గురువారం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య నేతృత్వంలో ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యనిర్వాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందని వాటన్నిటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా యూత్ కాంగ్రెస్ కృషి చేయాలని సూచించారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో రాజీవ్ యువ వికాస్ అనే పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క అర్హుడికి పథకం చేరువ అయ్యేలా కృషి చేయాలన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారా తిప్పి కొట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దివాకర్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు సాయి రెడ్డి వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఉరుకొండ పేట గ్యాంగ్ రేప్ నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా శిక్ష పడేలా చేయాలి
- బాధిత మహిళకు పునరావాసం కల్పించాలి
- ఆర్డీఓ కార్యాలయం డిటి కి వినతి పత్రంలి సిపిఎం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 03

ఊరుకొండ మండలం ఊరుకొండ పేట దేవాలయం దగ్గర శనివారం రాత్రి కామందులు తప్ప తాగి ఒక మహిళపై అత్యాచారం చేసి తీవ్రమైన చిత్రహింసలకు గురిచేసి గాయపరచడం జరిగిందని ఇలాంటి సంఘటనలు జరగడం ప్రజాస్వామ్యంలో చాలా దుర్మార్గమైన చర్య అని ఇటువంటి సంఘటనలు ప్రజలందరూ ఖండించాలని సిపిఎం జిల్లా నాయకులు శంకర్ నాయక్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత మహిళను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం ఇవ్వనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాంగ్ రేప్ కి పాల్పడిన నిందితులను ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు చేసి విచారణ పూర్తిచేసి కఠినమైన శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వారితో మహిళలకు వైద్య చికిత్సలు అందించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాలయం దగ్గర పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు చేపట్టాలని మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివకుమార్ బి రాములు సైదులు సయ్యద్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు

# వెల్టూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణి

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) ఏప్రిల్ 3



సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణము వెల్టూర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో, TGIIC ఛైర్మెన్ శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి , CDC ఛైర్మెన్ గడీల రాంరెడ్డి ,అధ్యక్షులు సిద్దన్న , మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సడకుల కుమార్ , వైస్ చైర్మన్ కంది కృష్ణ , తహసీల్దార్ మేడం సరస్వతి , నాయబ్ తహసీల్దార్ వీరేశం సార్ ,గ్రామ సెక్రటరీ అనిల్ కూమర్, మార్కెట్ కమిటీ,ఆత్మ కమిటీ డైరెక్టర్లు,వెల్టూర్ ప్రభు,నవీన్, సామెల్ ,డీలర్,గ్రామ పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు, కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.

# వయోభారంతో మద్ది గట్ల మాజీ సర్పంచ్ మృతి

## -నివాళులర్పించిన వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామస్తులు

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



మండల పరిధిలోని మద్దిగట్ల మాజీ సర్పంచ్ విట్టా పుల్లారెడ్డి గురువారం వయోభారంతో మృతి చెందారు. అమ్మపల్లి గ్రామానికి చెందిన ఆయన పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పడిన రెండవ పర్యాయం నుండి ఏకధాటిగా నాలుగు పర్యాయాలు అంటే 20 ఏళ్లు మద్దిగట్ల, అమ్మపల్లి జంట గ్రామాలకు సర్పంచ్ గా సేవలు అందించి రెండు గ్రామాల ప్రజల మన్ననలు పొందారు. పుల్లారెడ్డి సతీమణి గతంలో మరణించగా ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మరణ వార్త విని మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం నుంచి నివాళులర్పించారు.



# అనుమతి లేకుండా సభలు సమావేశాలు నిర్వహిస్తే 30 పోలీస్ యాక్ట్ తప్పదు

### -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లాలో సభలు సమావేశాలకు అనుమతులు లేకుండా నిర్వహిస్తే 30 పోలీస్ యాక్ట్ తప్పదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు. ఏప్రిల్ 1 నుండి 30 వరకు చట్టం అమలులో ఉంటుందని ఎవరైనా అనుమతులు లేకుండా ర్యాలీలు సమావేశాలు ఊరేగింపులు, ధర్నాలు ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభలు నిర్వహిస్తే చర్యలు తప్పవు అన్నారు. ముందస్తు సమాచారం లేకుండా జన సమూహం ఏర్పాటు చేసినా, సోషల్ మీడియాలో రాజకీయ కులమతాల మధ్య వైశ్యామ్యాలు పెంచే అంశాలను పరిగణలోకి తీసుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) మార్చి 3**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణము వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు, ముక్తి కోసం, భుక్తి కోసం బడుగుల వెట్టిచాకిరి విముక్తి కోసం ఉద్యమించిన నిప్పు ఖనికం "శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి" వేడుకల సందర్భంగా శ్రీ దొడ్డి కొమురయ్య భవనం వెంకటాపూర్ గ్రామం,మండలం సదశివాపేట,నివాళులర్పించిన గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్ %జుశ వీూజ% గ్రామ గౌరై కాపరుల సహకార సంఘం అధ్యక్షులు చదువు మల్లేశం తొగరుపల్లి చిన్న మల్లయ్య ఒగ్గు నర్సింలు పెద్ద గొల్ల బీరయ్య ఒగ్గు మల్లేశం తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. లి

# మార్కండేయ నగర్‌లో సీసీ రోడ్డు



**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఏప్రిల్ 3**

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో వెంకటాపురం గ్రామంలో మార్కండేయ నగర్ NREGS నిధులతో 11,25000 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి .ఈ కార్యక్రమంలో %జణజ% చైర్మన్ గడీల రామ్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్ , వైస్ చైర్మన్ కృష్ణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, తాజా మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇమ్రాన్ ,మాజీ సర్పంచులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి ,వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శైలేందర్ రెడ్డి, శివ కుమార్, యూసుఫ్ బాయ్, మండల నాయకులు నవీన్, సంజీవరెడ్డి, డి విటల్, అరుణ్, అశోక్ .నరేందర్. ప్రేమానందం. హరికాంత్. అప్పి హరి, రాము, మధు, పాల్గొన్నారు.

# ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 03**



ఏప్రిల్ మాసంలో 5 11 14 జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత దళిత బహుజన నాయకుడు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 న మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 11న మహాత్మ జ్యోతిబాపూలే 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ ముగ్గురు మహనీయుల జయంతులు ఏప్రిల్ మాసంలో రావడం వలన ఈ నెలను మహనీయుల జాతరగా నేటి యువత విద్యార్థి యువ కిశోరాలకు మహనీయుల యొక్క త్యాగాలు వారి యొక్క సేవలు ఆశయాలు తెలియజేయాలని వారి యొక్క జయంతి వేడుకలను ఒక పండుగ వాతావరణం లో ఊరువాడ గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు. అంతే కాకుండా జయంతి వేడుకలలో మహనీయుల యొక్క ఆశయాలను సిద్ధాంతాలను యువత ముందుకు తీసుకపోయి వారి యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అధికారులు ఉద్యోగులు విద్యార్థి నాయకులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాల నాయకులు దళిత బహుజన నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.



# తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### -తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. తెలుగు నూతన విశ్వావసు ఉగాది అనంతరం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు పసిడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి వియ్యంకుడు శ్రీధర్ రెడ్డి వారి వ్యక్తిగత సహాయకులు యాదగిరి శ్రీను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత కల్తీకల్లు గంజాయి బారిన పడొద్దు

### -నార్కోటిక్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



నేటి యువత కల్తీకల్లు, గంజాయి బారిన పడొద్దని నార్కోటిక్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య అన్నారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు కల్తీకల్లు, గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు రూపొందించిన గంజాయి, కల్తీకల్లు నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాల బారినపడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నాయని దీంతో తల్లిదండ్రులకు తీరని ఆవేదనను మిగిలిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఎవరైనా మత్తు పదార్థాలు వాడుతున్నట్లయితే వారి సమాచారాన్ని పోలీసు శాఖకు అందజేస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్ పట్టణ ఎస్సై హరిప్రసాద్ పాల్గొన్నారు.